# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.27.07.2018.**

## ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బందితో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్

ది.26.07.2018వ తేదిన కమిషనర్ ఆఫ్ పోలీసు, విజయవాడ సిటి శ్రీ. సిహెచ్.డి.తిరుమలరావు ఐ.పి.ఎస్ వారి ఆదేశాల మేరకు జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ. కాంతి రాణా ఐ.పి.ఎస్ గారి పర్యవేక్షణలో మరియు ట్రాఫిక్ డి.సి.పి శ్రీ. టి. రామ ప్రసాద రావు గారి సారథ్యంలో ట్రాఫిక్ పోలీసు అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు ది.26.07.2018 తేది రాత్రి 09.30 నుండి 11.30 గంటల వరకు విజయవాడ సిటీలోని 12 ముఖ్య కూడళ్ళనందు స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా విజయవాడ నగరంలోని వివిధ ప్రాంతాలైన 1. ఘాట్ రోడ్ టోల్ గేటు 2. వై.వి.రావు ఎస్టేట్ 3. డి.సి.పి. బంగ్లా 4. నేతాజీ బ్రిడ్జి 5. పడవలరేవు 6. బుడమేరు సెంటర్ 7. ఎనికెపాడు 8. యనమలకుదురు శివాలయం 9. గ్లాస్కో సెంటర్ 10. పీ.సి.ఆర్ సెంటర్ 11. ఫుడ్ జంక్షన్ 12. ఫకీర్ గూడెం వద్ద రాత్రి 09.30 నుండి 11.30 గంటల వరకు ట్రాఫిక్ అధికారులు మరియు లా అండ్ ఆర్డర్ సిబ్బంది వాహనదరులపై స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నదున వాహనాలను ఆపిన 176 మోటార్ సైకిళ్ళు, 29 ఆటోలు, 13 కార్లు, 3 లారీలు, 1 టిప్పర్, 2 టాటా ఏస్ మొత్తం 224 వాహనాలను సీజ్ చేయటం జరిగింది. ఇందులో భాగంగా మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నదున వాహనాలను సీజ్ చేసి, వాహనాలను నడుపుతున్న వారి పైన చట్టప్రకారం చర్య తీసుకోవటం జరుగుతుంది. అదే విధంగా మద్యం త్రాగి వాహనం నడిపిన వ్యక్తుల యొక్క డ్రైవింగ్ లైసెన్స్ ను రద్దు చేయు నిమిత్తం ఆర్.టి.ఏ అధికారులకు సిఫారస్సు చేయటం జరుగుతుంది. 2018వ సంవత్సరం జనవరి నుండి ఇప్పటివరకు 4049 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయగా, మద్యం సేవించి వాహనములను నడుపుతున్న చాలా మందికి కోర్ట్ జైలు శిక్షా విధించటం జరిగింది మరియు మద్యం సేవించి వాహనములను నడుపుతూ పట్టుబడిన వారి వద్ద నుండి రు. 41,33,000/-ల జరిమానా విధించటం జరిగింది. ఇప్పటివరకు మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన 2066 మంది యొక్క డ్రైవింగ్ లైసెన్స్ ను మరియు 217 మంది యొక్క ఆటో పెర్మిట్లను రద్దు చేయమని డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్, విజయవాడ వారికీ సిఫారస్సు చేయటమైనది. కావున మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడుట వలన వారి డ్రైవింగ్ లైసెన్స్ లేదా పర్మిట్ రద్దు అవుతుంది దీని వలన జీవనోపాదిని కోల్పోయిన వారు అవుతారు. కావున మద్యం సేవించి వాహనములను నడుపరాదు.

ఈ కార్యక్రమంలో మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన 224 మందికి ఈ రోజు ది. 27.07.2018వ తేది మధ్యాహ్నం 2.00 నుండి 04.00 గంటల వరకు విజయవాడ సిటీ బందర్ రోడ్ లోని కే.యస్.వ్యాస్ కాంప్లెక్స్లో ట్రాఫిక్ డి.సి.పి శ్రీ. టి. రామ ప్రసాద రావు గారు, శ్రీ. వాసు గారు, వీడు ఆర్గానైజేషన్ శ్రీ. పామర్తి కృష్ణదాసు గారు, సైకియాట్రిస్ట్, ట్రాఫిక్ ఏ.సి.పి శ్రీ ఎం.రమేష్ కుమార్ గార్ల ద్వారా కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది.

విజయవాడ సిటీలో ప్రతి రోజు ఏదో ఒక ప్రాంతంలో వాహన తనిఖీలు నిర్వహించబడతాయి అని తెలిపారు. వాహనాల తనిఖీల సమయంలో పోలీసులు వాహనములను ఆపినప్పుడు అక్కడ నుండి తప్పించుకొనే ప్రయత్నంలో వాహనాలు ఆపకుండా అతివేగంతో వాహనములను నడిపి ప్రమాదాలకు గురికావద్దని సూచించారు. ప్రజలు పోలీస్ వారికీ వాహన తనిఖీ సమయం లో సహకరించ వలసినదిగా విజ్ఞప్తి చేస్తు న్నాము

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ డి.సి.పి శ్రీ. టి. రామ ప్రసాద రావు గారు, ఏ.డి.సి.పి శ్రీ. నాగరాజు గారు, ఏ.సి.పి లు శ్రీ. మురళి కృష్ణ గారు, శ్రీ. శ్రావణ్ కుమార్ గారు, శ్రీ. రమేష్ గారు ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ ఇన్ స్పెక్టర్లు, సబ్ ఇన్ స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు

--x--